క్లుప్తంగా

వినాయకుడి ఆశీస్సులు ఉండాలి



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, తదితరులు

వైరా: గణనాథుడి చల్లని చూపు అందరిపై ఉండి ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. వైరా గణేష్‌నగర్‌లోని వరసిద్ధి వినాయక మందిరం ఏడో వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనగా లక్ష్మీ గణపతి సహిత హోమం, అన్నదానం, నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ సాయి వాసవీ నటరాజ బృందంచే భజన ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కౌన్సిలర్ మాదినేని సునీతప్రసాద్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పుప్పాల అనంతరామయ్య, చైర్మన్ వెంపటి రంగారావుతో పాటు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాదినేని లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యాధికారులు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల గ్రేస్ జనరల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గురువారం కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా కేన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జూపూడి సౌమ్య (గైనకాలజీ), డాక్టర్ విక్టోరియా మారినేని (జనరల్ మెడిసిన్), డాక్టర్ సురేందర్, డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ జాన్‌పాషా, డాక్టర్ అర్చన వైద్య పరీక్షలు నిర్వహించారు. 45 ఏళ్లు నిండిన స్త్రీలలో కేన్సర్ నిర్ధారణ పరీక్షలు మామోగ్రామ్, పాప్ స్మెర్ వంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరంపల్లిరామారావు, ఎస్సై జె.శంకరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రమేష్, గ్రేస్ ఆస్పత్రి యాజమాన్యం ఎన్.నరసింహారావు, కె.రంజిత్, కిరణ్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

కారేపల్లి/బోనకల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఏబీవీపీ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వగా.. బుధవారం కారేపల్లి, బోనకల్ మండలాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తాళ్ళూరి సురేష్, ఏబీవీపీ నాయకులు తురక నారాయణ, గడ్డం దిలీప్, బందం నాగేశ్వరరావు, దొంతు రాధాకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

పరామర్శ..



సంపూర్ణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి నాగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన పువ్వాళ్ల ఉమామహేశ్వరరావు తల్లి సంపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పువ్వాళ్ల కుటుంబాన్ని బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి సంపూర్ణమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

పుల్లయ్య కుటుంబానికి..

కల్లూరు: కల్లూరు పట్టణానికి చెందిన కోఆపరేటివ్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయ్ గంగుల పుల్లయ్య ఇటీవల మృతి చెందగా, సమాచారం అందుకున్న తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కనకం జనార్ధనరావు బుధవారం ఆ గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుల్లయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం నాగేంద్ర, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్ ఓం ప్రకాశ్, డీసీసీబీ కల్లూరు బ్రాంచ్ మేనేజర్ నాగళ్ల రాణి, అసిస్టెంట్ మేనేజర్ సత్తి పుష్ప, రిటైర్డ్ మేనేజర్ ఊటుకూరు నరసింహారావు పాల్గొన్నారు.

స్వరాజరావు మృతికి సంతాపం

కొణిజర్ల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ సీనియర్ నాయకుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతా స్వరాజరావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, స్వరాజరావు స్వగ్రామం జూలూరుపాడులో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

రైతన్నలూ జరభద్రం..

- వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు పాటించాలి
- ఏమరపాటుగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం
- వాతావరణ మార్పులు, విద్యుత్‌తో పొంచి ఉన్న ప్రమాదాలు

ముదిగొండ: వానాకాలంలో రైతులకు విద్యుత్‌తో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పంట పొలాల వద్ద విద్యుత్ వినియోగించడంలో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని విద్యుత్ అధికారులు పలు సూచనలు చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు తక్కువగా ఉండడంతో బోరు బావులు, వాగులు, చెరువులు, కాలువలు వద్ద విద్యుత్ మోటార్ల ఏర్పాటు చేసి సాగు చేస్తున్నారు. విద్యుత్ వినియోగంలో చిన్న పొరపాటు జరిగినా ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. కావున తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. గతంలో ముదిగొండ మండలంలో ప్రమాదాలకు గురై.. రైతులు, పశువులు మృతిచెందిన ఘటనలు అనేకం ఉన్నాయి. వర్షాలు కురుస్తున్న సమయంలో తడిగా ఉన్నప్పుడు విద్యుత్ స్తంభాలు వద్దకు, వైర్లు కిందకు ఉన్నప్పుడు వాటి ముట్టుకోవద్దు. ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగితే.. అకస్మాత్తుగా విద్యుత్ తీగలు తెగిపడి మనుషులు, పశువులు మృతి చెందినప్పుడు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందుతాయి.

జాగ్రత్తలు పాటించాలి..

విద్యుత్ మోటార్లు, నేలపై కాకుండా గద్దెలపై ఏర్పాటు చేసి స్టార్టర్ బోర్డులు తడవకుండా చూడాలి. మోటార్లు పాడైతే మెకానిక్‌తో మరమ్మతులు చేయించాలి. రైతులు సొంతంగా ప్రయత్నించవద్దు. మోటార్లకు వాడే సర్వీస్ వైర్లు నాణ్యమైనవి అయి ఉండాలి. ఒక వేళ వైర్లు దెబ్బతింటే వెంటనే టేపు వేయించాలి. తెలియకుండా సొంత ప్రయోగాలు చేయొద్దు.



కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఆవును పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

ప్రమాదాలకు పరిహారం..

విద్యుత్ సంస్థ మూడు రకాల ప్రమాదాలకు నష్టపరిహారం అందిస్తోంది. ప్రమాదవ శాత్తు మనుషులు, పశువులు మరణిస్తేనే పరిహారం అందిస్తారు. ప్రమాదాల నుంచి బయటపడి గాయాలైతే చెల్లించరు. మనుషులకు రూ.5లక్షలు, పశువులకు రూ.40వేలు వరకు, మేకలు, గొర్రెలకు రూ.7వేలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తారు. ప్రమాదంలో మనిషి మరణిస్తే ఘటనా స్థలంలో ఫొటోలు, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు, శవ పంచనామా పత్రాలను విద్యుత్ అధికారులకు సమర్పించాలి. పశువులకు అయితే ఫొటోలతో పాటు పశువైద్యాధికారితో పోస్టుమార్టం నివేదికను విద్యుత్ అధికారులకు అందజేయాల్సి ఉంటుంది.



యడవల్లి వద్ద పొలాల్లో నేలవాలిన విద్యుత్ స్తంభాలను సరిచేస్తున్న సిబ్బంది (ఫైల్)

అప్రమత్తంగా ఉండాలి..



వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాల వలన జరిగే ప్రమాదాల నుంచి రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గాలి వానలకు తీగలు తెగిపడినా, కిందకు వేలాడుతూ ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. విద్యుత్ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే మంచిది.

– మేకపోతుల శ్రీనివాస్, ఏఈ టీఎస్‌ఎన్‌పీడీసీఎల్, ముదిగొండ

సూచనలు చేస్తున్నాం..



రైతులకు విద్యుత్‌పై పలు సమావేశాలు పెట్టి సూచనలు చేస్తున్నాం. వర్షాకాలంలో పొలాల వద్దకు వెళితే విద్యుత్ వైర్లను తాకవద్దని, విద్యుత్ స్తంభాల చుట్టూ.. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టు రక్షణ ఏర్పాటు చేసుకోవాలని చెపుతున్నాం. విద్యుత్ సరఫరాలో, మరమ్మతుల్లో లోపాలు ఉంటే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచనలు చేస్తున్నాం.

– నారాయణ, ఏఈ, పమ్మి సబ్‌స్టేషన్

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

తల్లాడ: మండలంలోని కలకొడిమ గ్రామంలో బుధవారం నూతన వాటర్ ప్లాంట్‌ను బీజేపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు తాండ్ర వినోద్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ పోటీ చేసే విధంగా పార్టీని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఓడినా ఖమ్మం జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు. ఈ సందర్భంగా నూతనంగా వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తున్న సంగీతం శ్రీనివాసరావు, ఆయన కుమారుడు సాయిచంద్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు, మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, దూపాటి భద్రరాజు, రుద్ర ప్రదీప్, రవి రాథోడ్, క్రిష్ణ రాథోడ్, బాలాజీ నాయక్, ఎల్లంకి సుధాకర్, చల్లా నరేష్, దిరిశాల నరసింహారావు, రామారావు, దాసు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న వినోద్‌రావు

సీతారామ లింక్ కెనాల్ పనులు పూర్తి చేయాలి



సీతారామ లింక్ కెనాల్ పనులను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

ఏన్కూరు: ఏన్కూరు నుంచి నాగార్జున సాగర్ ఎడమ కాలువను కలిపే సీతారామ లింక్ కెనాల్ పనులు త్వరగా పూర్తి చేయాలని సీపీఐ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు కోరారు. మండల కేంద్రంలోని సీతారామ లింక్ కెనాల్‌ను బుధవారం సీపీఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లింక్ కాలువను త్వరితగతిన పూర్తి చేస్తే సాగర్ రెండో జోన్ ఆయకట్టుతో పాటు మధ్యతరహా ప్రాజెక్టులైన వైరా, లంకాసాగర్, ఇతర చెరువులు, కుంటల క్రింద సాగు భూములకు నీటి ఇబ్బంది తప్పుతుందన్నారు. సాగర్ ఎడమకాలువ రెండో జోన్ పరిధిలోని రైతులు నీటి ఎద్దడి కారణంగా ప్రతి ఏట పంట నష్టపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు, శింగు నర్సింహారావు, ఏపూరి బ్రహ్మం పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతిరూపం కమ్యూనిజం

బేతుపల్లిలో ప్రారంభమైన సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లిలో సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ తరగతులను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి ప్రారంభించగా.. సీపీఎం సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్‌గా సీపీఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రవి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, పాండురంగారావు, పట్టణ కార్యదర్శి రాజబాబు, సర్వేశ్వరరావు, కుమార్‌స్వామి, జ్యోతి పాల్గొన్నారు.

చిన్నగోపతిలో రెండో రోజు..



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

కొణిజర్ల: సమాజం కోసం, సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది కమ్యూనిస్టులే అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం తెలిపారు. బుధవారం మండలంలోని చిన్నగోపతిలో రెండో రోజు కొనసాగుతున్న సీపీఎం రాజకీయ శిక్షణా తరగతుల్లో వారు పాల్గొని మాట్లాడారు. వందనం లిఫ్ట్ ఫేజ్-2 ద్వారా చిన్నగోపతి, అనంతారం, అమ్మపాలెం గ్రామాలకు రైతులకు సాగు నీరందించి ఆదుకోవాలన్నారు. చెరుకుమల్లి కుటుంబరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులలో సీపీఎం జిల్లా నాయకులు కృష్ణ, కృష్ణయ్య, సత్యనారాయణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయంలో..

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడారు. . పార్టీ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలు తప్పవన్నారు. ఈ తరగతుల్లో పలు అంశాలపై ప్రముఖ విద్యావేత్త బోడభట్ల రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి వీరయ్య, నాయకులు సంజీవరావు, వెంకటేశ్వరరావు, హనుమంతరావు, జోగయ్య, సురేష్, షేక్ లాల, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

యువత మత్తుకు బానిస కావొద్దు..



వైరాలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని పలు పాఠశాలల్లో, కళాశాలల్లో, పీహెచ్‌సీలల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. పలుచోట్ల పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. యువతీయువకులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.



తల్లాడ: రింగ్ రోడ్డు సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు



మధిర: ఆస్పత్రిలో ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

– సాక్షి నెట్‌వర్క్

28న ద్విచక్ర వాహనాలకు వేలం

సత్తుపల్లి: సత్తుపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాలకు ఈ నెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహించబడుతుందని ఎక్సైజ్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వేలం పాటలో పాల్గొనదలచిన వారు 50శాతం డిపాజిట్ చెల్లించాలని, వాహనం పొందిన వారు అదే రోజు పాడిన మొత్తాన్ని, 18 శాతం జీఎస్టీతో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు వేలంపాటలో పాల్గొనవలసిందిగా సత్తుపల్లి ఎక్సైజ్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

రూ.128 కోట్లు మంజూరుపై హర్షం

మధిర: మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రెయినేజీ నిర్మాణానికై 128 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మధిర ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండి తోక లత అన్నారు. బుధవారం మధిర మున్సిపల్ కార్యాలయంలో అండర్ డ్రెయినేజీ నిర్మాణంలో భాగంగా డ్రాఫ్ జోనల్ మ్యాప్‌ను అధికారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మధిర మున్సిపాలిటీలో అనేక సంవత్సరాలుగా డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు వర్షపు నీరు, మురుగునీరు బయటకు వెళ్లక రహదారులపై నిలిచి పట్టణంలో ప్రధాన సమస్యగా మారిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు, వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్లు మల్లాది వాసు, కట్టా గాంధీ, మునుగోటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం

పెనుబల్లి: మండలంలోని మండాలపాడుకు చెందిన వ్యక్తి బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన రమేష్ అనారోగ్య సమస్యలు తట్టుకోలేక మనస్తాపానికి గురై కలుపు మందు తాగాడు. కాసేపటికి గమనించిన కుటుంబ సభ్యులు పెనుబల్లి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా ప్రాథమిక చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల ఎంపిక

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన గిర్నార్ సాఫ్ట్, ఆక్సిల్లోర్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆధ్వర్యాన బుధవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న 92 మంది విద్యార్థులు పాల్గొనగా 18 మంది రూ.3.50లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారని కంపెనీ ప్రతినిధి తెలిపారు. విద్యార్థులను హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, ఎంపీ, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్‌గా అభినందించగా కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, ప్లేస్‌మెంట్ అధికారి డీఎస్‌వీ.కృష్ణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

భీక్యాతండాలో ఘనంగా బోనాలు

కారేపల్లి: మండలంలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ భీక్యాతండాలో బుధవారం గ్రామస్తులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. తొలుత మహిళలు గ్రామంలో ఉన్న బొడ్రాయికి జలాభిషేకం చేశారు. అనంతరం ముత్యాలమ్మకు బోనాలు చెల్లించి పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణ, గ్రామ పెద్దలు బిచ్యానాయక్, వీరన్న, రాజేష్, లక్కు, రమేష్, కరణ్‌సింగ్, బావ్‌సింగ్, బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి



ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండల పరిధిలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగ పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ నిర్వహించి మాట్లాడారు. మండలంలో పాక్షిక పక్షవాతం, శారీరక అంగవైకల్యం కల్గిన పిల్లల కోసం ప్రతివారం నిర్వహింస్తారని, పాక్షిక అంగవైకల్యం కల్గిన పిల్లలకు అవసరమైన సహాయ పరికరాలను అందజేయటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సత్యవేణి, ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, తదితరులు పాల్గొన్నారు.

యువజనుల సమస్యలపై రాష్ట్రవ్యాప్త సర్వే



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

మధిర: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజనుల సమస్యలపై డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో, బస్తీల్లో నిర్వహిస్తున్న సర్వేలో యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డీవైఎఫ్‌ఐ కార్యకర్తలు అధ్యయనం చేసి సర్వే నిర్వహించి, సర్వేలో వచ్చిన సమస్యలపై పోరాటల రూపకల్పన చేసేందుకు రాష్ట్ర కమిటీ కార్యాచరణ తీసుకుందని తెలిపారు. అలాగే నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలన్నారు. దేశ భవిష్యత్తుతో మోదీ చలగాటమాడడం సరికాదన్నారు. డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ మాట్లాడుతూ.. డ్రగ్స్ మాఫియాపై, నిర్మూలనకై విద్యార్థులను, యువకులను చైతన్య వంతం చేస్తూ జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో డీవైఎఫ్‌ఐ జిల్లా నాయకులు చింతల రమేష్, సత్తెనపల్లి నరేష్, పటాన్ రోషినికాన్, శీలం వీరబాబు, కూరపాటి శ్రీను, గుమ్మ ముత్తారావు, బొడ్డు మధు, షేక్ నాగురు పాషా, చిత్తార్ మురళి, రావులపాటి నాగరాజు, శభాష్ రెడ్డి సాయి రాకేష్, ఎర్ర సాయి, ఎర్ర నగేష్, తాటి వెంకటేశ్వర్లు, రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం..



జువ్వాజి విజయలక్ష్మి సన్మాన సభలో నోడల్ అధికారి రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు

సత్తుపల్లి: సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న జువ్వాజి విజయలక్ష్మి పదవీవిరణ, సన్మాన కార్యక్రమం బుధవారం హెచ్‌ఎం ఎస్.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన జెడ్పీటీసీ కె.రామారావు, ఎంఈఓ బి.రాములు మాట్లాడారు. జువ్వాజి విజయలక్ష్మి విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నక్కా రాజేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం పి.యాకూబ్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు..

వైరారూరల్: మండలంలోని పాలడుగు జెడ్పీహెచ్‌ఎస్‌లోని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి బదిలీలు అయిన ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో ఇతర ఉపాధ్యాయులను బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మాజీ సర్పంచ్ శీలం రమాదేవి, భోజన వర్కర్ ఏఏపీసీ కమిటీ చైర్మన్, తేళ్లూరి తిరుపతమ్మ, హెచ్‌ఎం. చావా వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సుదర్శన్ ఫౌండేషన్ నిర్వాహకులు, స్థానిక చర్చి ఫాదర్ జగదీష్‌పాల్ నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను వితరణ చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వాటిని హెచ్‌ఎం జంగా గురునాథరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. దాత వితరణను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్లు వితరణ



డిగ్రీ కళాశాలకు కంప్యూటర్లు అందజేస్తున్న సత్యనారాయణమూర్తి

మధిర: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు పుల్లఖండం సత్యనారాయణమూర్తి సుమారు 50 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్లు, కుర్చీలు బుధవారం కళాశాలకు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్‌ఎన్ శాస్త్రి మాట్లాడుతూ.. కళాశాలకు సత్యనారాయణమూర్తి మూడు కంప్యూటర్లు, 20 కుర్చీలను అందించడం అభినందనీయమని, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుడు అశోక్ బాబు, పాగి బాలస్వామి, ప్రధాన కార్యదర్శి షేక్ జమీర్ సభ్యులు చావా రామచంద్రరావు, రిటైర్డ్ కామర్స్ అధ్యాపకుడు లక్ష్మీపతి రావు కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.రవికుమార్ అధ్యాపకులు జి.అరుణ, పి.సుజాత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యువకుడికి ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ బాధ్యులు

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొల్లం సాయి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ బాధ్యులు బుధవారం ఖమ్మంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత యువకుడికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, నల్లబోలు సునీత, నల్లబోలు సాయి, నేరేళ్ల రాకేష్, బొల్లం ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.